## యూనిట్-II: మొక్కల నిర్మాణాత్మక సంవిధానం-స్వరూపశాస్త్రం

# 5.పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం

## BULLET POINTS

BABY BULLET-Q

1. 'మొక్కల స్వరూపశాస్త్రం' మొక్కల రకాలు, ఆకారం, రంగు మరియు నిర్మాణం గురించి అధ్యయనం చేస్తుంది.
2. మొక్క దేహం ముఖ్యంగా రెండు రకాలు: 1. వేరువ్యవస్థ 2. కాండం వ్యవస్థ.
3. **వేరు:** పుష్పించే మొక్కల భూగర్భ భాగాన్ని వేరు అని అంటారు.
4. **వేరు రకాలు:** 1. తల్లి వేరు వ్యవస్థ 2. పీచు వేరు వ్యవస్థ
5. **వేరు యొక్క సాధారణ విధులు:** నీరు, ఖనిజముల శోషణ మరియు ప్రసరణ.
6. **వేరు రూపాంతరం:**వేరు తన సాధారణ విధులు కంటే మరికొన్ని ఇతర విధులను నిర్వర్తించడం కోసం తన ఆకారాన్ని, నిర్మాణాన్ని మార్చుకోవడాన్నే "వేరు రూపాంతరం" అంటారు. [IPE]
7. **వేరు రూపాంతర రకాలు-ఉదాహరణలు:** [IPE]
   - **(i) నిల్వ వేర్లు : ఉదా:** క్యారెట్, చిలకడదుంప
   - **(ii)ఊడ వేర్లు: ఉదా:** మర్రిచెట్టు
   - **(iii)ఊత వేర్లు: ఉదా:** చెరుకు, మొక్కజొన్న
   - **(iv)శ్వాసించే వేర్లు: ఉదా:** అవిసీనియా మరియు రైజోఫోరా
   - **(v)వెలమిన్ వేర్లు: ఉదా:** వాండా
   - **(vi) పరాన్న జీవ వేర్లు / హాస్టోరియల్ వేర్లు:** .
     - (a) **సంపూర్ణ పరాన్న జీవ వేర్లు ఉదా:** కస్కూట
     - (b) **అసంపూర్ణ పరాన్న జీవ వేర్లు ఉదా:** విస్కమ్, స్ట్రెయిగా
   - **(vii) బుడిపె వేర్లు: ఉదా:** వేరుశనగ
   - **(viii) కిరణజన్య సంయోగ క్రియ జరిపే వేర్లు: ఉదా:** టినియోఫెల్లమ్
8. **కాండం:** పుష్పించే మొక్కల వాయుగత భాగాన్ని కాండం అని అంటారు.

   **కాండ రూపాంతరాలు:** పరిసరాలకు అనుగుణంగా కొన్ని ప్రత్యేక విధులను నిర్వర్తించడానికి కొన్ని మొక్కల కాండాలలో ఏర్పడే శాశ్వత నిర్మాణాత్మక మార్పులనే 'కాండ రూపాంతరాలు' అంటారు. [IPE]

   **కాండ రూపాంతర రకాలు-ఉదాహరణలు:** [IPE]

   **I. భూగర్భ కాండ రూపాంతరాలు: ఉదా:** అల్లంలో కొమ్ము, నీరుల్లిలో లశునం, కొలకేసియాలో కందాలు, బంగాళదుంపలో దుంపకాండం.

   **II. వాయుగత కాండ రూపాంతరాలు:**
   - (a) **కాండ నూలి తీగలు: ఉదా:** దోసకాయ, పుచ్చకాయ
   - (b) **ముళ్లు: ఉదా:** బ్రహ్మజెముడు, యుపర్బియా, కాజురైనా
   - (c) **పత్రాభ కాండాలు: ఉదా:** బోగన్‌విల్లా, సిట్రస్
   - (d) **లఘు లశునాలు: ఉదా:** పుష్ప కోరకాలు (అగేవ్), శాకీయ కోరకాలు(డయాస్కోరియా)

   **III. ఉపవాయుగత కాండ రూపాంతరాలు: ఉదా:** (a) రన్నర్స్ (b) స్టోలన్స్ (c)ఆఫ్‌సెట్స్ (d)సక్కర్స్

**9.** కాండంపై పార్శ్వంగా ఉద్భవించే బల్లపరుపు నిర్మాణమును 'పత్రం' అంటారు.

**10.** పత్రాలు ఆకుపచ్చరంగులో ఉంటూ కిరణజన్యసంయోగక్రియను జరుపుతాయి.

**11.** పత్రాలు వాటి యొక్క ఆకారము, పరిమాణము, గ్రీవం మరియు పత్రదళాలలో వైవిధ్యాలను ప్రదర్శిస్తాయి.

**12.** ఉబ్బి ఉండే పత్ర పీఠమును 'తల్పం వంటి పత్ర పీఠం' అంటారు. ఇది లెగ్యుమినోసి మొక్కలలో కన్పిస్తుంది. **[IPE]**

**13.** **ఈనెల వ్యాపనం:** పత్రదళంలో ఈనెలు, పిల్ల ఈనెలు అమరి ఉండే విధానాన్ని 'ఈనెల వ్యాపనం' అంటారు. **[IPE]**

**14.** ప్రత్యుత్పత్తి కొరకు రూపాంతరం చెందిన ప్రకాండమే 'పుష్పం'.

**15.** **పుష్పవిన్యాసం:** పుష్పవిన్యాసాక్షం మీద పుష్పాలు అమరి ఉండే విధానాన్ని పుష్పవిన్యాసం అంటారు.

**16.** ఆవృత బీజాలలోని పుష్పవిన్యాసాలు: నిశ్చిత పుష్పవిన్యాసం, అనిశ్చిత పుష్పవిన్యాసం.

**17.** **మధ్యాభిసార పుష్పవిన్యాస రకాలు – ఉదాహరణలు:** **[IPE]**

- **i. మధ్యాభిసార: ఉదా:** క్రోటలేరియా(సామాన్య), మాంజిఫెరా (సంయుక్త)
- **ii. సమశిఖి : ఉదా:** కాసియా(సామాన్య ), కాలిఫ్లవర్ (సంయుక్త)
- **iii. గుచ్ఛము: ఉదా:** నీరుల్లి(సామాన్య), కారట్ (సంయుక్త)
- **iv. శీర్షవత్: ఉదా:** ట్రైడాక్స్ మరియు ప్రొద్దుతిరుగుడు
- **v. కంకి: ఉదా:** అఖిరాంథస్ (సామాన్య) , గడ్డి-పోయేసియే(సంయుక్త)
- **vi. స్పాడిక్స్ :ఉదా:** కోలకేసియా (సామాన్య), కోకస్ (సంయుక్త)

**18.** సౌష్టవం ఆధారంగా పుష్పాలు మూడు రకాలు. సౌష్టవయుతం ( వ్యాసార్థపు సౌష్టవం), పాక్షిక సౌష్టవయుతం ( ద్విపార్శ్వ సౌష్టవం), సౌష్టవరహితం

**19.** సయాథియంలో గిన్నె వంటి నిర్మాణ స్వరూపం 'పరిచక్ర పుచ్ఛావళి'. ఇది యూఫోర్బియేసి కుటుంబంలో కన్పిస్తుంది. **[IPE]**

**20.** **సౌష్టవయుత** పుష్పంలో పుష్పాన్ని మధ్య నుంచి ఏ వ్యాసార్థపు తలం నుంచైనా రెండు సమ భాగాలుగా విభజించవచ్చు. **ఉదా:** మందార, దతూర **[IPE]**

**21.** **పాక్షిక సౌష్టవయుత** పుష్పంలో పుష్పాన్ని మధ్య నుంచి ఏదో ఒక తలం నుంచి మాత్రమే నిలువునా రెండు సమ భాగాలుగా విభజించవచ్చు **ఉదా:** బఠాణి, చిక్కుడు **[IPE]**

**22.** ద్విదళబీజ మొక్కలు చతుర్భాగయుత మరియు పంచభాగయుత పుష్పాలను కలిగి ఉంటాయి.

**23.** ఏకదళబీజ మొక్కలు త్రిభాగయుత పుష్పాలను కలిగి ఉంటాయి.

**24.** పుష్పం మొగ్గ దశలో ఉన్నప్పుడు రక్షక పత్రావళి లేదా ఆకర్షణ పత్రావళి అమరి ఉన్న విధానాన్ని 'పుష్పరచన ' అంటారు.

**25.** ఫలదీకరణం తరువాత అండాశయం ఫలంగా మరియు అండాలు విత్తనాలుగా మారుతాయి.

**26.** **అండన్యాసం:** అండాశయంలో అండాలు అమరి ఉండే విధానాన్ని అండన్యాసం అంటారు. **[IPE]**

**27.** ఫలదీకరణం చెందిన అండాశయం నుండి వచ్చే ఫలమును 'నిజఫలం' అంటారు.

**28.** ఫలదీకరణ చెందని అండాశయం నుండి వచ్చే ఫలమును 'అనిషేక ఫలం' అంటారు. **[IPE]**

BABY BULLET-Q